# పేదల సంక్షేమానికి పెద్దపీట

• నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


కౌడిపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం(నర్సాపూర్):** సీఎం కేసీఆర్ పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు కూలిపోయిన బాధితులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన నష్టపరిహారాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం తహసీల్దార్ గఫర్ మియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. మండలంలో మొత్తం 26 మందికి ఒక్కొక్కరికీ రూ.3200 చొప్పున మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల, ఎంపీపీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, సర్పంచ్‌లు ఉమాదేవి, శ్రీనివాస్, మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, నాయకులు దొడ్ల ఆంజనేయులు, రవీందర్, రాజాగౌడ్, ప్రభాకర్, శ్రీశైలం, వెంకట్‌గౌడ్, చలం యాదగిరి, తదితరులు ఉన్నారు.

**కౌడిపల్లి(నర్సాపూర్):** ప్రభుత్వ పథకాలతో ఇంటింటికీ లబ్ధిచేకూర్చిన సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించి మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. శనివారం కౌడిపల్లిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు కూలిన ఇళ్ల బాధితులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీపీ రాజునాయక్, ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, జెడ్పీటీసీ కవిత, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, యూత్ అధ్యక్షుడు కృష్ణాగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ తారాబాయ్, ఆర్‌ఐ శ్రీహరి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కౌడిపల్లి(నర్సాపూర్):** దివంగత మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు చిలుములు ఆశిరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఎంపీపీ రాజునాయక్, మండలాధ్యక్షుడు రామాగౌడ్, కోఆప్షన్ సభ్యుడు మహ్మద్‌హైమద్, నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ అశోక్‌గౌడ్, నల్లపోచమ్మ ఆలయ ధర్మకర్త దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితోనే స్వచ్ఛత సాధ్యం


చిలప్‌చెడ్‌లో రోడ్లు శుభ్రం చేస్తున్న లక్ష్మీరెడ్డి


నందిగామలో మట్టి సేకరణ

**చిలప్‌చెడ్(నర్సాపూర్):** గ్రామాల్లో సమష్టి కృషతోనే స్వచ్ఛత సాధ్యమవుతుందని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి అన్నారు. మండల కేంద్రం చిలప్‌చెడ్‌తో పాటు ఫైజాబాద్ గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మేరీ మట్టి, మేరీ దేశ్, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా కలశాల్లో మట్టి సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లక్ష్మీరెడ్డి, మనోహర రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కృష్ణ, నాగరాజు, చిలప్‌చెడ్ ప్రాథమిక పాఠశాల సిబ్బంది శ్రీనుబాబు, రాఘవేందర్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్‌రావు, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

**నిజాంపేట(మెదక్):** మండల పరిధిలోని నందిగామ, బచ్చురాజ్‌పల్లి గ్రామాల్లో మట్టి సేకరించారు. కార్యక్రమంలో నందిగామ సర్పంచ్ ప్రీతి, ఎంపీటీసీ సురేశ్, పంచాయితీ కార్యదర్శులు మొహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, యాదలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

**టేక్మాల్(మెదక్):** మండలంలోని బొడ్మట్‌పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మట్టిని సేకరించారు. ఇందులో పాఠశాల హెచ్‌ఎం సుజాత, కార్యదర్శి మౌనిక, ఉపాధ్యాయులు, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, అంజయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**చేగుంట(తూప్రాన్):** మండలంలోని చందాయిపేట ఉన్నత పాఠశాలలో సర్పంచ్ స్వర్ణలత ఆధ్వర్యంలో శనివారం మేరాదేశ్ మేరా మట్టి కార్యక్రమం నిర్వహించారు. ఉపసర్పంచ్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రదీప్, ఉపాధ్యాయులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం

**వెల్దుర్తి(తూప్రాన్):** ఆయిల్ పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం వస్తుందని జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, రైతు సమన్వయ సమితి ఉమ్మడి వెల్దుర్తి మండల కో ఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ అన్నారు. మాసాయిపేట మండలం రామంతాపూర్‌లో ఆయిల్ పామ్ సాగుపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఎకరాకి 57 మొక్కల చొప్పున ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో అందజేయడంతో పాటు మొదటి నాలుగేళ్ళు నిర్వహణ ఖర్చు నిమిత్తం రూ.4200 చొప్పున అందజేస్తారన్నారు. ఈ సాగులో అంతర్‌పంటలు వేసుకునే అవకాశం కూడా ఉన్నందున ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఉప సర్పంచ్ రామస్వామి, ఏఈఓ రజిత, సెక్రటరీ వినోద్ కుమార్, రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహ్మద్‌నగర్ సొసైటీలో 612 మందికి రుణమాఫీ

**కౌడిపల్లి(నర్సాపూర్):** మండలంలోని మహ్మద్‌నగర్ సొసైటీ పరిధిలో 612 మంది రైతులకు రూ 3.50కోట్లు రుణమాఫీ చేశామని సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, సీఈఓ దుర్గాగౌడ్ తెలిపారు. శనివారం కౌడిపల్లిలోని సొసైటీ కార్యాలయంలో సీఈఓ మాట్లాడుతూ.. మహ్మద్‌నగర్ సొసైటీలోని 1,011 మంది రైతులకు డీసీసీబీ ద్వారా రూ. 6.61కోట్లు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. కాగా ప్రభుత్వం ఇప్పటివరకు విడతల వారీగా రుణమాఫీ చేయడంతో 612 మందికి సంబంధించి రూ 3.50కోట్లు మాఫీ వచ్చిందన్నారు. రుణమాఫీ పొందిన రైతులు రుణాల కోసం పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, వన్‌బీ, డీసీసీబీ అకౌంట్, నామిని ఆధార్‌కార్డుతో పాటు రెండు పాస్‌ఫొటోలు తీసుకుని రావాలని చెప్పారు.

## దారి కల్పించండి

**అల్లాదుర్గం(మెదక్):** 161 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండల కేంద్రం అల్లాదుర్గం వద్ద పెద్ద బ్రిడ్జి నిర్మించారు. అల్లాదుర్గంకు రావాలంటే ఐదు కిలో మీటర్ల దూరం నుంచి సర్వీస్ రోడ్డు వద్ద దిగాల్సి వస్తుంది. అక్కడ బ్రిడ్జి దాటితే మళ్లీ 10 కిలో మీటర్ల దూరం వరకు ఎగ్జిట్ అయ్యేందుకు దారి లేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంపై ఎగ్జిట్, ఎంట్రి దారి కోసం అల్లాదుర్గం నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షుడు బ్రహ్మం శుక్రవారం హైదరాబాద్‌లోని లోకా యుక్తాలో ఫిర్యాదు చేశారు.

## జీవన ఎరువులపై రైతులకు అవగాహన


ఎరువులపై అవగాహన కల్పిస్తున్న అగ్రికల్చర్ విద్యార్థులు

**నర్సాపూర్ రూరల్:** మండలంలోని రామచంద్రపుర్ గ్రామంలో శనివారం కౌడిపల్లి మండలంలోని తునికిలోని డి. రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు జీవన ఎరువులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు జీవన ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. యూరియా, భాస్వరం, పొటాష్, జింక్ వంటి రసాయన ఎరువులు భూమిలో వేస్తే పోషకాలను పొందడంతో పాటు జరిగే పరిణామాలు, జీవన ఎరువులను సేంద్రియ ఎరువులతో కలిపి పంటలు సాగు చేసుకునే విధానాన్ని రైతులకు చూపించారు. విద్యార్థుల వెంట ఉన్న కేవీకే శాస్త్రవేత్త ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రామచంద్రపూర్ రైతులకు జీవన ఎరువుల వాడకంపై విద్యార్థులు అవగాహన కల్పించిన తీరు అద్భుతం అన్నారు. ఇబ్రహీం పట్టణంలోని గ్రీన్ ఫీల్డ్ ఇనిస్ట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం విద్యార్థులు కేవీకేకు వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.

## డబుల్ ఎంట్రీలను పరిశీలించి తొలగించండి

**కౌడిపల్లి(నర్సాపూర్):** ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీ ఉన్నట్లయితే పరిశీలించి, నోటీసులు ఇచ్చి తొలగించాలని తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. శనివారం కౌడిపల్లిలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన వ్యక్తుల అడ్రస్ ఆధారంగా కుటుంబ సభ్యులకు ఇప్పటికే రిజిస్టర్ పోస్ట్‌ద్వారా నోటీసులు పంపామని, సమాధానం రాకపోతే తొలగించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తారాబాయ్, ఆర్‌ఐ శ్రీనిహరి, కన్నయ్య, సంధ్య బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

◆ **మండల ముదిరాజ్ అధ్యక్షుడిగా హన్మంత్**

**చిలప్‌చెడ్(నర్సాపూర్):** చిలప్‌చెడ్ మండల ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా కర్రోల హన్మంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లో నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దిగంబర్, హన్మంత్‌కు అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశాడు. ఈ సందర్భంగా హన్మంత్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, గంగాధర్, వేణు, చందు, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

◆ **రక్తదానం ప్రాణదానంతో సమానం**

**వెల్దుర్తి(తూప్రాన్):** రక్తదానం ప్రణదానంతో సమానమని ఎంపీపీ స్వరూపరెడ్డి, శివ్వంపేట జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా అన్నారు. మండల కేంద్రం వెల్దుర్తిలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. శిబిరంలో సుమారు 50 మంది యువకులు రక్తదానం చేశారు. సర్పంచ్ భాగ్యలక్ష్మి, రమేశ్‌గుప్తా, మహేశ్‌గౌడ్, డా.వెంకటయ్య, నర్సింలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

◆ **యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా ప్రవీణ్.**

**రామాయంపేట(మెదక్):** మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రవీణ్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు శ్యాంరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

◆ **బహుజన సిద్ధాంతాన్ని తీసుకెళ్తా**

**వెల్దుర్తి(తూప్రాన్):** బహుజన సిద్ధాంతాన్ని నియోజకవర్గంలోని గడపగడపకు తీసుకెళ్తానని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేందర్‌గౌడ్ అన్నారు. బీఎస్పీ చీఫ్ డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జోగిపేటలో పార్టీలో చేరిన ఆయన ఆదివారం వెల్దుర్తిలో సమావేశం ఏర్పాటు చేశారు. జనాభా ప్రకారం 90 శాతం ఉన్న బహుజనులు రాజకీయంగా జెండాలు మోసేవారిగానే మిగిలిపోయారని, బహుజనులంతా ఏకమై బీఎస్పీని అధికారంలోకి తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

◆ **దాతల సాయం వెలకట్టలేనిది**

**శివ్వంపేట(నర్సాపూర్):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సాయం వెలకట్టలేనిదని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణారావు, ఎంపీటీసీ సత్తిరెడ్డి, సర్పంచ్ బాబురావు అన్నారు. మండల పరిధిలోని ఉసిరికపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాస్టర్ కరుణాకర్ క్రీడా సామగ్రి అందజేశారు.

◆ **ప్రహరీకి భూమిపూజ**

**టేక్మాల్(మెదక్):** మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ప్రహరీకి సర్పంచ్ సుప్రజా భాస్కర్ శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఏఈ ఆమర్ సింగ్ రాథోడ్, కాంట్రాక్టర్‌లు రజినీకాంత్, నవ భారతి యువజన సంఘం అధ్యక్షుడు భాస్కర్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **బాధ్యతలు స్వీకరణ**

**టేక్మాల్(మెదక్):** మండల ఎంపీఓ రియాజుద్దీన్‌కు ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ భారతి శివ్వంపేటకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఎంపీఓగా పనిచేస్తున్న రియాజుద్దీన్‌కు శనివారం ఎంపీడీఓ బాధ్యతలు అప్పగిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.

◆ **ఆరోగ్యశ్రీ కార్డు క్యాంప్**

**మనోహరాబాద్(తూప్రాన్):** మండలంలోని గౌతోజీగూడెంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ కార్డు కోసం సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేణుకుమార్, కార్యదర్శి నందిని, తదితరులున్నారు.

◆ **మండలానికి చేరుకున్న బతుకమ్మ చీరలు**

**కౌడిపల్లి(నర్సాపూర్):** తెలంగాణ ప్రభుత్వం పండగకు ఇస్తున్న బతుకమ్మ చీరలు ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చాయని అధికారులు తెలిపారు.

◆ **29 రోజుకు దీక్షలు**

**అల్లాదుర్గం(మెదక్):** అల్లాదుర్గం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ ఆధ్వర్యంలో చిల్వెర ఐబీ చౌరస్తాలో చేపడుతున్న రిలే నిరహార దీక్షలు శనివారం 29 రోజుకు చేరుకున్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, యాదయ్య, అంజయ్య, మల్లయ్య, చంద్రయ్య, ప్రవీణ్, కేశిరెడ్డి, రమేశ్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **పుస్తకాల పంపిణీ**

**తూప్రాన్:** మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఓ దాత సహకారంతో విద్యార్థులకు నోట్ పుస్తకాలను హెచ్‌ఎం లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంతోష్‌రెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### పంటల పరిశీలన


ముస్లాపూర్‌లో పంటలు పరిశీలిస్తున్న ఏఓ రాజేశ్

**అల్లాదుర్గం(మెదక్):** మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో వరి పంటలను మండల వ్యవసాయాధికారి రాజేశ్ శుక్రవారం పరిశీలించారు. పంటల సాగుపై రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

### చాకరిమెట్లలో పూజలు


ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

**శివ్వంపేట(నర్సాపూర్):** ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆంజనేయస్వామితో పాటు సీతారామచంద్రస్వామి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే నర్సాపూర్ జడ్జి అనిత ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీవాత్సవ్, సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ ఉన్నారు.

### ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోండి

**మెదక్ కలెక్టరేట్:** మెదక్ పట్టణ శివారులోని పసుపులేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా జరుగుతుందని, దానిని అడ్డుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలరాజు, ప్రవీణ్, ప్రభాకర్, మహేశ్‌కుమార్, నరేందర్, సురేశ్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### జీవో 142 రద్దు చేయాలి

**మెదక్:** వైద్య ఆరోగ్య శాఖలోని జీవో 142 రద్దు చేయాలని టీఎన్జీవో మెడికల్ అండ్ హెల్త్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు అనురాధ డిమాండ్ చేశారు. శనివారం డీఎంహెచ్ఓ చందు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంజుల, సదానందం, లక్ష్మీనర్సమ్మ, రాధ, అమృత, సంగయ్య, రమేశ్, సిద్దప్ప, యాదయ్య, మల్లికార్జున్, సంపతి, మేరీ, గ్రేసీ, వినోల, కృష్ణవేణి, ఉద్యోగులు పాల్గొన్నారు.

### నిమజ్జనంలో విద్యార్థుల ఘర్షణ


ఘర్షణ పడుతున్న విద్యార్థులు

**నర్సాపూర్ రూరల్:** పట్టణంలోని ఎల్లంకి డిగ్రీ, ఇంటర్ కళాశాల విద్యార్థులు శనివారం నిర్వహించిన వినాయక నిమజ్జనం ఊరేగింపులో నడిరోడ్డుపై ఘర్షణ పడ్డారు. నర్సాపూర్ రాయరావు చెరువుకు వినాయకుడి ఊరేగింపులో డిగ్రీ, ఇంటర్ కళాశాల విద్యార్థులు రెండు గ్రూపులుగా ఏర్పడి మద్యం మత్తులో అధ్యాపకుల ఎదుట దాడులు చేసుకున్నారు. పోలీసుల రాకతో గొడవ సద్దుమనిగింది.

### కార్యకర్తలు అధైర్యపడొద్దు

**మెదక్:** మీరు కోరుకుంటున్న నాయకుడికే టికెట్ వస్తుందని, పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. శనివారం మెదక్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పీసీసీ నాయకులు, మామిళ్ల ఆంజనేయులు, పల్లె రాంచందర్‌గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్, ఆంజనేయులు, గోవింద్ నాయక్, శ్యాంరెడ్డి, శ్యాంసుందర్, శ్రీమాన్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

### టేక్మాల్‌లో లడ్డూ వేలం


లడ్డూను అందుకుంటున్న శ్రీనివాస్

**టేక్మాల్(మెదక్):** మండల కేంద్రం టేక్మాల్‌లోని హనుమాన్ మందిర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రూ.101016కు దొడ్ల శ్రీనివాస్ వేలం పాటలో దక్కించుకున్నారు.

## నిమజ్జనానికి చెరువులు, రోడ్ల పరిశీలన


రామాయంపేట(మెదక్): చెరువు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, అధికారులు

**రామాయంపేట(మెదక్):** రామాయంపేటలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా పట్టణంలోని రహదారులను, చెరువులను మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, తహసీల్దార్ రజనీ పరిశీలించారు. చెరువుల వద్ద పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని చైర్మన్ ఆదేశించారు. చెరువుల వద్ద చెత్తా చెదారాన్ని తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ పెంట్యానాయక్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్‌ఐ రాజు, ఇంజనీర్ వేదాంత ఉన్నారు.

**నిజాంపేట(మెదక్):** వినాయక నవరాత్రులు ముగింపు సందర్భంగా మండల కేంద్రంలోని మల్కా చెరువులో నిమర్జన ప్రదేశాలను శనివారం మండల తహసీల్దార్ సురేశ్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ గంగాధర్, కార్యదర్శి నర్సింలు, లక్ష్మీనర్సింలు, శ్రీకాంత్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

• న్యాయమూర్తి కె. అనిత


మాట్లాడుతున్న న్యాయమూర్తి అనిత

**నర్సాపూర్ రూరల్:** మైనర్లకు వాహనాల ఇవ్వొద్దని నర్సాపూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి కె. అనిత తల్లిదండ్రులకు సూచించారు. శనివారం నర్సాపూర్ జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. చట్టాలపై అవగాహన కల్పించారు. లైసెన్సు, ఇన్సూరెన్స్, ఇతర ధ్రువ పత్రాలు లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణమైతే తల్లిదండ్రులకు కఠినమైన శిక్ష ఉంటుందన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు స్వరూప రాణి, మధు శ్రీ, ఏపీఎం గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు


తూప్రాన్: ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

**తూప్రాన్:** రైతులకు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల ప్రత్యేకాధికారి వెంకట శైలేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని రసాయనిక ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిల్వ ఉన్న మందుల వివరాలతో పాటు రిజిష్టర్లు తనిఖీ చేశారు. రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉందన్నారు. ఈ తనిఖీల్లో ఎంపీడీఓ అరుంధతి, మండల వ్యవసాయాధికారి గంగుమల్లు, డీలర్లు పాల్గొన్నారు.

**హవేళిఘణాపూర్(మెదక్):** మండలంలోని ఫర్టిలైజర్ షాపులు, ఎరువుల స్టాక్‌ను మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఇండస్ట్రీస్ అధికారి కృష్ణమూర్తి శనివారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏఈఓ రాజశేఖర్ ఉన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి


పూజలు చేస్తున్న సునీతారెడ్డి

**నర్సాపూర్ రూరల్:** సీఎం సహాయనిధి పేదలకు వరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్‌లో ఎన్జీవో కాలనీకి చెందిన అమీరుద్దీన్ కూతురుకి రూ.లక్ష సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. నర్సాపూర్‌లోని ఎన్జీవో కాలనీ, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి యాదవ సంఘంతో పాటు పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నిజాంపేట(మెదక్):** మండలంలోని చల్మెడ గ్రామంలో శనివారం శేరి సుభాశ్‌రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ నర్సింహారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలి


మాట్లాడుతున్న నాగరాజు

**నర్సాపూర్ రూరల్:** అంగన్‌వాడీ ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలు జరపాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు అన్నారు. నర్సాపూర్‌లో జరుగుతున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ యూనియన్ పిలిచి చర్చలు జరపాలని కోరారు. కార్యక్రమంలో ఇందిరా, మంజుల, లక్ష్మి, నాగరాని, కవిత, సువర్ణ, దీవెన, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

జిల్లా వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆయా గ్రామాల్లోని మండపాల వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.


తూప్రాన్: వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న నాయకులు


పెద్దశంకరంపేటలో వినాయకుడికి మంగళహారతులతో భక్తులు


అల్లాదుర్గం(మెదక్): గణేశ్ విగ్రహం వద్ద ..


కౌడిపల్లి(నర్సాపూర్): వినాయక శోభాయాత్ర


మనోహరాబాద్(తూప్రాన్): పరిశ్రమల వాడలో..


కొల్చారం(నర్సాపూర్): పోతంశెట్టిపల్లిలో..